
# ది బ్లైండ్

వేమవరపు వీరభద్రాచారి

అదొక గవర్నమెంటు ప్రాజెక్టు ఆఫీసు. ఊరికి దూరంగా ఉంది. దానికి ఇన్‌ఛార్జ్‌గా రాజశేఖర్ వచ్చి రెణ్ణెల్లయింది. అన్ని మతాలకూ, ప్రాంతాలకూ, సంస్కృతులకూ చెందిన పదిహేను మంది క్రింది ఉద్యోగులూ, ఓ వంద మంది ప్రాజెక్టు సిబ్బందీ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్నారు. కాని ఈ మధ్యనే, అంటే సుమారు నెల్లాళ్ళ క్రిందట ఓ చిన్న సమస్యకు అంకురార్పణ జరిగి, అది పెరిగి పెద్దదై, వ్రేళ్ళూని మహావృక్షమై నిలిచింది. రాజశేఖర్ ఏ.సీ గదిలోనే కూర్చున్నప్పటికీ, మస్తిష్కంలో రేగే సమస్యలతో చెమటలు పట్టి, తల తిరిగిపోతూ ఉంది. జరిగినదంతా ఒకసారి సింహావలోకనం చేసుకోసాగాడు.



"బాబు గోరూ! మనం కట్టేదే పెద్ద పెద్ద పేకటేరు (ఫ్యాక్టరీ). ఆదురగమ్మ తల్లి మనల్ని సల్లంగా సూడాలని, పెతి రోజూ ఆయమ్మకి పూజ చేసి ఏడుకుంటే, మనకందరికీ జయమౌతాది బావ్(! ఆ తల్లికి గానా కోపంగానీ ఒచ్చేసినాదంతే, మన జీయితాలు బుగ్గైపోతయి!" అంటూ ఒక దుర్గ పటాన్ని గోడకు తగిలించి, పూలూ కొబ్బరికాయా, అగరొత్తులతో పూజ చేశాడు ప్యూను సింహాచలం.

'అయిగిరినందిని, నందితమేదిని, విశ్వవినోదిని నందనుతే,
గిరివర వంధ్య శిరోధినివాసిని, విష్ణు విలాసినిజిష్ణునుతే!
—మహిషాసుర మర్దని స్తోత్రాన్ని లయబద్ధంగా అందుకున్నాడు శాస్త్రి.

క్రొత్తగా ఏ పని చేసినా దాన్ని సమర్థించేవారూ, విమర్శించే వారూ ఉండనే ఉంటారు.

'నన్నడిగితే ఈ విగ్రహారాధనల్ని నిషేధించాలండీ! కనిపించని దేవుని పేరుతో, మతం పేరుతో మనలో మూఢాచారాలను మూఢ నమ్మకాలనూ పెంపొందించి, మనల్ని అజ్ఞానులుగా చేసి తమ అధికారాన్ని పదిల పరచుకోవడం కోసం మనలను ఉక్కు పాదాల క్రింద అణచి పెడుతున్నదొక వర్గం. ప్రగతి కాముకులైన హేతువాద, నాస్తిక సోదరులా, దీన్ని ఖండించాలి!..." అంటూ తన అభిప్రాయాన్ని తనదైన ధోరణిలో చెప్తున్నాడు చైతన్య నాస్తిక్.

"నిజమే! విగ్రహాలను శక్తులను పూజించడం ఆటవిక సాంప్రదాయం! అవి సైంటిఫిక్ యుగానికెలా సరిపోతాయ్? స్వర్గీయ నెహ్రూ గారికి ఇప్పుడు అర్జీ పెట్టుకున్నట్లు! ఇప్పటి ప్రధానికి విన్నవించుకుంటే యేదైనా ప్రయోజనముంటుంది గానీ. కాబట్టి మనల్ని దివ్యపథంలో నడిపించే మార్గదర్శకుని ఆశ్రయించితే, ఫలితం ఉంటుంది గానీ, రాళ్ళనీ, రప్పల్నీ పూజిస్తే ఏమిటి లాభం? కాబట్టి భూలోక దైవమూ, వైదమార్గాన మనలను తీసుకుని వెళ్ళే సాయినాథను పూజిస్తే పుణ్యమూ—పురుషార్థం రెండూ లభిస్తాయి' అన్నాడు సాయిరామ్.

'అది మాత్రం వ్యక్తి పూజకాదా? మతము అనేది ఆధ్యాత్మిక మార్గానికి తొలిమెట్టు. దేవుని గురించి అవగాహన కలిగించడానికే మతం ఉంది. స్వామి వివేకానంద ఏమన్నాడు?... 'మనము ఒక మతములో జన్మించడం నిజంగా హర్షించదగ్గ విషయమే— కానీ అదే మతములో మరణించడం చాలా విచారించదగ్గ విషయం' అని అన్నాడు. కాబట్టి ఈ మతాలన్నీ అసత్యతత్త్వమైన పరమాత్మను చేరుకునే మార్గాలు మాత్రమే! ఆ పరమాత్మ, సూక్ష్మరూపుడూ, అనంతుడూ, ఆత్మస్వరూపుడూ కాబట్టి ఆయనను చేరుకునే మార్గాలు సూక్ష్మమైనవీ, సరళమైనవీగానూ ఉండాలి తప్ప విగ్రహారాధన, వ్యక్తిపూజ వంటి స్థూల రూపంలో ఉండరాదు. మనలో ప్రశాంతత చేకూరి, మన ప్రాపంచిక సమస్యలు తీరి, మనకందరికీ ముక్తి లభించడానికై మనందరం రోజూ ఓ గంట కూర్చొని మెడిటేషన్ చేద్దాం"— అని ప్రబోధించాడు చిన్మయానంద.

"పరలోకమందున్న నా ప్రభువే యీలోకమంతటికీ వెలుగైయున్నాడు. ఆయన యెడల విశ్వాసముంచుడి. ఆ దైవకుమారుని పరిశుద్ధ రక్తము మన పాప మలినములను కడిగివేయును. ఆయనను వేడినవాడు రక్షింపబడును... దేవా! నీ పుత్రముండవు — నేను పాత కుండను — నీ పరిశుద్ధ రక్తముతో పాపులమైన మమ్ములను పరిశుద్ధము గావింపుము. ఆమెన్'' — అన్నాడు జాన్‌డేవిడ్‌రాజు.

★ ★ ★

ఒక గురువారంనాడు సాయిబాబా పటాన్ని తీసుకొచ్చి, దేవీపటానికి కొంచెం ఎడంగా వ్రేళ్ళాడదీసి, 'సాయిరాం—సాయిరాం — భక్తసాయి, ప్రేమసాయి, సత్యసాయీ, బాలసాయీ...'' అంటూ తన భజనను మొదలుపెట్టాడు సాయిరాం.

ప్రతిరోజూ లంచ్ అవర్‌కి ఒకగంట ముందు అందరినీ కూర్చోబెట్టి మెడిటేషన్ చేయించి; ఆధ్యాత్మిక ప్రసంగాల్ని విన్పించసాగాడు చిన్మయానంద.

చైతన్య నాస్తిక్ తన మేజిక్ ప్రదర్శనతో పలువురిని ఆకర్షించి, మహోత్యాలు అనేవి లేవనీ, స్వామీజీలూ, బాబాలూ చేసేవన్నీ మేజిక్ ట్రిక్సేనని చెబుతూ; వాటిలో కొన్ని చేసి చూపించేవాడు. శూన్యం నుండి వీబూధినీ, శివలింగాన్నీ సృష్టించడం; నాలుకపై శూలాన్ని గుచ్చుకోవడం, మనోశక్తితో మంట పుట్టించడం వగైరాలు పలువురినీ ఆకర్షించి, అతడు చెప్పేవి నిజమేనని ఒప్పుకునేటట్లు చేశాయి. పాపభీతినీ, స్వర్గలోకప్రాప్తి అనే ప్రలోభాన్నీ ఎరగా చూపి మతాధికారులు మనల్ని అజ్ఞానులుగా మార్చి, వారి మనుగడను కొనసాగించుకుంటున్నారు. "మతం ఒక మత్తు" అని వూరకే అనలేదు మన మహాకవి. మనమిటువంటి దోపిడీకి గురికాకూడదనుకొంటే, నాస్తికత్వమే దానికి తగిన మార్గం'' ఊదరగొట్టాడు చైతన్యనాస్తిక్.

అలా ఆఫీసులో పూజల పేరుతో, లేక మరేదో పేరుతోనో కాలం వృధా అవుతూనే వుంది. ఏమైనా అందామా అంటే అది మతపరమైన, దైవకార్యాలవ్వడం వల్ల, దాన్నిమించి సెంటిమెంటుకు సంబంధించిన విషయమవ్వడం వలన రాజశేఖర్ ఏమీ అనలేకపోతున్నాడు. వారి సహకారంతో ప్రాజెక్టు ఆఫీసును నడపవలసి వుండడంతో వారితో విభేదించడం మంచిది కాదనీ, ప్రస్తుతానికి చూసీచూడనట్లు వూరుకోవడమే ఉత్తమమని భావించాడు. కానీ గోరుచుట్టుపై రోకలిపోటులా మరొక సంఘటన జరిగింది.

ఒకరోజున ప్రాజెక్టు జనరల్ మానేజరు సయ్యద్ సులేమాన్‌గారు ప్రాజక్టు తనఖీకి వచ్చారు. ఆయన వెళ్ళబోయే ముందు ముస్లిమ్ వుద్యోగులందరూ కలిసి "ప్రతి శుక్రవారం మధ్యాహ్నం నమాజు చేసుకోవడానికి ఒక గంటసేపు తమని అనుమతించవలసిందని'' విన్నవించుకున్నారు. 'సరే'నన్నారు సులేమాన్‌గారు. అదికూడా కొనసాగడం మొదలయ్యింది యీ మధ్యనే!

కొద్దిరోజులుగా ప్రతీ శుక్రవారం మధ్యాహ్నం నుండి కన్పించకుండా పోతున్నాడు డేవిడ్‌రాజు. ఒకనాడ తన్ని తన గదిలోనికి పిలిచి, యీ విషయాన్నే అడిగాడు.




ఉత్తమనటిగా అవార్డు అందుకొన్న సినిమా నటిని ఇంటర్వ్యూ చేస్తున్నాడు ఓ విలేఖరి.

విలేఖరి: ఉత్తమనటిగా అవార్డు అందుకొన్నారు కదా! ఎలా ఫీలవుతున్నారు?

సినిమానటి: గ్లామర్ పాత్రలు తగ్గిపోతాయేమోనని భయమేస్తుంది.

— నారాయణం శ్రీదేవి, ఒంగోలు

"ప్రతి శుక్రవారమూ మాకు పశ్చాత్తాపదినమై యున్నది. ఆ దినము సాయంత్రము మేము ప్రభు సన్నిధికి చేరి, వత్తులను వెలిగించి, మేము ఒనరించిన పాపకార్యముల గురించి పశ్చాత్తాపపడవలసి యున్నది. అందులకే వెళ్ళుచున్నాను'' అని చెప్పాడు.

•

"పొరపాటున ఏమైనా పాపం చేసినప్పుడు, దైవసన్నిధికి వెళ్ళి ప్రాయశ్చిత్తం చేసుకోవడం సమంజసమే కానీ యిలా ప్రతివారం వెళ్ళాలా?...

"అవునండి! పాపపు జన్మయెత్తిన మానవులం మనం. పాపకార్యములు చేయుట మానవనైజమునై యున్నది. ప్రభు సన్నిధిలో దీపమును వెలిగించి, దేవుని కుమారుడు పరిశుద్ధాత్ముడు, కరుణామయుడు నగు ఆ యేసు ప్రభువు ఎదుట మనము ఒనరించిన పాపకార్యములను అంగీకరించి పశ్చాత్తాపపడవలసి యున్నది. తెరచాటు నుండి వెల్లడియగు పాపపరిహారమును చెల్లించిన యెడల ఆ పాపకార్యముల మలినము మనల నుండి తొలగింపబడి, మనము పరిశుద్ధుల మగుదుమని పవిత్ర గ్రంథము నందు చెప్పబడియున్నది. ప్రభువు పిలుచుచున్నాడు — నేను వెళ్లవలసియున్నది'' అంటూ వెళ్ళిపోయాడు డేవిడ్రాజు.

★ ★ ★

తల పట్టుకూర్చొనివున్నాడు రాజశేఖర్. ఎవర్నీ ఏమీ అనలేక, ఇవి మతానికే, దేవునికీ సంబంధించిన సున్నితమైన విషయాలు వీటిని అలక్ష్యం చేస్తే అవివెర్రి తలలు వేస్తాయి. అలాగని మొండిగా, మూర్ఖంగా పోతే, వికటిస్తాయి.. ఇప్పుడేం చేయాలి ?..."

"నమస్తే సారూ !... గీడెవ్వరైన వున్నరా?'' అన్న పిలుపుతో ఆలోచనలనుండి బయటపడి, గుమ్మంవైపు చూసాడు రాజశేఖర్ ! ఎదురుగా ఒక గుడ్డికుర్రవాడు. ఉద్యోగానికో లేదా ఏ ఆర్థిక సహాయానికో వచ్చివుంటాడని భావించాడు. పానకంలో పుడకలా వచ్చిన అతన్ని విసుక్కుంటూ...

"ఆ... ఏవిటి?... ఇక్కడ వుద్యోగాలేవీ ఖాళీగా లేవు — సహాయం చెయ్యడానికి కూడా ఎవ్వరూలేరు.. వెళ్ళు వెళ్ళు'' అని కసురుకున్నాడు.

"గట్లకాదు సార్ !... నేను కొలువుకు గీనా, పైసలకు గీనా రాలే ! గీదస్తర్‌లల్ల (ఆఫీసులో) కురిసీలల్లెడి దుందట... సిమ్మం చెలం జెప్పిండు.. గందుకే వచ్చిన మల్ల'' అన్నాడా అబ్బాయి !

"ఏం తీసుకుంటావు కుర్చీకి?''

"బీస్ రూపయా సార్...''

"చాలా ఎక్కువే !... పిఫ్టీన్. పదిహేను తీస్కో''

"లేదుసార్... పడ్‌తవ్ వుండది. గదేసిటీల అయితే, పచ్చీస్ రూప్‌యా తీస్కుంటరు... కళ్ళున్నా మంచిగ అల్లి యియ్యర్... మేము కళ్ళులేని అంధాగాళ్ళం... మేము దినాంకి రెండు కూడా అల్లలేమ్ సార్... జరామా మీదా దయా సూపీ సారూ... !'' — ప్రాధేయ పడ్డాడా గుడ్డబ్బాయి !

"సరే అలాగే కానీ...'' ఒప్పుకున్నాడు రాజశేఖర్.

★ ★ ★

కుర్చీలల్లే ఆ అబ్బాయి నెమ్మది నెమ్మదిగా తడుముకుంటూ అల్లుతున్నాడు. చూపులేని యీ అబ్బాయి కుర్చీలెలా అల్లగలడు అనేది రాజశేఖర్‌కు ముందుగా ఒక వింతలా తోచినా, ప్రత్యక్షంగా చూస్తున్నప్పుడు ఆతని ఆత్మస్థైర్యాన్ని మెచ్చుకోకుండా వుండలేకపోయాడు మనస్సులో.

"నీపేరేంటి?''

"కిషన్... బాల్‌కిషన్''

"నీకు పుట్టుకనుంచీ చూపులేదా, లేక...''

"లేదుసార్ ! పుట్టిన సందీ నాకు చూపులేకుండె ! నేనుపుట్టే తలికి మాబాప్ మా అమ్మ నొదిలి పొయ్యిండు... నేను సిన్నం గుండగనే మా అమ్మ గూడా పొయ్యింది. ఒకసారు నన్నుగీ బ్లైండ్ స్కూల్ల పరీక్ చేపిచ్చిండు — గక్కడేగీ పన్లు గీనా నేర్చిన .. నేను టెన్త్ గూడా రాసిన సారూ... గిప్పుడు ఇస్కూల్లకి తాతిల్‌వుండె... గందుకే గిట్ల అచ్చిన !''

రాజశేఖర్ మనస్సు కదిలినట్లయ్యింది.

దృష్టి వున్న వాళ్ళంతా రకరకాల రూపాల్నీ, మతాల్నీ రూపొందించుకుని పూజిస్తూ వున్నారు కదా ! మరి యీ అంధుడు భగవంతుని యేరూపంలో చూస్తాడు? ఏవిధంగా వూహించుకుంటాడు? అనే సందేహం కలిగింది రాజశేఖర్‌కు. అదే అడిగేశాడు వెంటనే.

"మేమందరం రాముడు, కృష్ణుడు, క్రీస్తు మొదలైన రూపాల్లో దేవుణ్ని ఊహించుకుంటూ పూజిస్తూ వుంటాం కదా ! మరి నీవు దేవుణ్ని ఎలా ఊహించుకుంటావు? నీకు దేవుడెలా కన్పిస్తాడు?''

"నాకుదేవుడు అనేగానీ, గీదేవుడు, .. గాదేవుడు అని తెలవది... నేను 'దేవుడా' అని పూజ జేస్తాగానీ, గాయనకు ఏపేరూ పెట్ట ! మనసులోన యాద్ జేసుకుంట, గంతె !''

నోట్లో ప్రపంచాన్ని చూపిన యశోదాకృష్ణుడు కన్పించాడు. రాజశేఖరుకు అబాల్ కిషన్‌లో !

"కళ్ళున్న గుడ్డివాళ్ళకంటే, చూపులేని యీ కిషనే నిజమైన తాత్వికదృష్టి గలవాడూ — సత్యాన్వేషీ — నిజమైన భక్తుడూ అనిపించింది రాజశేఖర్‌కు.

★ ★ ★

ఒకరోజు వుద్యోగులందరితో సమావేశమొకటి ఏర్పరచాడు రాజశేఖర్ !

"డియర్ ఫ్రెండ్స్ అండ్ కలీగ్స్ ! మనందరిలోనూ యీమధ్య దైవచింతన ఎంతో ఎక్కువగా పెంపొందడం నేనీమధ్య గమనిస్తూనే ఉన్నాను. దానితోబాటు మన ఉద్యోగ నిర్వహణలో కూడా అంతే శ్రద్ధ తీసుకోవాలి. కాని అలా జరుగకపోవడం చాలా విచారించదగ్గ విషయం. ఏదిమంచో, ఏది చెడో తెలియని వారంకాదు మనము. ఆధ్యాత్మికపరంగా పురోభివృద్ధి సాధించాలనుకునే మీరు మీ విధి నిర్వహణపట్ల కూడా అటువంటి శ్రద్ధే చూపాలి. ఈమధ్య మీరు మీమీసీట్లలో కన్పించటం లేదు.కాబట్టి, దయచేసి మీరు మీదైవారాధనతో బాటూ మీఉద్యోగ ధర్మాన్ని కూడా సక్రమంగా నిర్వర్తించడానికి తగు శ్రద్ధ వహించి సహకరించగలరని ఆశిస్తున్నాను"——

రాజశేఖర్ అభిప్రాయాన్ని వ్యతిరేకించడానికి కొందరు విఫల ప్రయత్నం చేశారు.

"డియర్ ఫ్రెండ్స్! నోమోర్ డిస్కషన్స్ ఆన్ ది సబ్జెక్ట్! ప్లీజ్ కోపరేట్... ఇప్పుడు ఎంతో ఆసక్తికరమైన వ్యక్తి, మన కుర్చీలల్లుతున్న ఈ బాలకిషన్‌తో కాసేపు ముచ్చటిద్దాం. రియల్లీ ఏ వెరీ ఇంటరెస్టింగ్ పెర్సనాలిటీ..." బాలకిషన్! ఇలారా!"

"ఏందిసార్..." వచ్చాడు.

"ఈ బాల్‌కిషన్ పుట్టుకతో గుడ్డివాడు. అయినప్పటికీ ఎంతో ఆత్మస్థైర్యం, దైవంపట్ల నిజమైన అవగాహన గల వ్యక్తి — గుడ్డివాడైనా మనకేవిధంగానూ తీసిపోడు... కావాలంటే మీ సందేహాలను తీర్చుకోవచ్చు" — అంటూ పరిచయం చేశాడు రాజశేఖర్.

"బాలకృష్ణా! నీకు నోట్ల మధ్య, నాణాల మధ్య గల తేడా తెలుస్తుందా?" అడిగాడు సాయిరాం.

"ఇచ్చి సూడు — అదే తెలుద్ది" — ఎగత్రోశాడు సింహాచలం.

"ఎరికైతది... జెప్తా" — అన్నాడు కిషన్.

"ఊరికే చెప్తే ఎలా? అతనిక్కూడా ఏదైనా లాభం ఉండాలిగా! ... కిషన్! నీకు ఇచ్చిన డబ్బుల్ని నువ్వు గుర్తుపట్టి చెప్పు ! అవి తిరిగి ఇవ్వనవసరం లేదు — సరే మీరు ఇవ్వండి చెపుతాడు" అని అందరివైపూ చూశాడు రాజశేఖర్.

వెనక్కి రావని చెప్పడంతో ఎవ్వరూ డబ్బులు బయటికి తియ్యలేదు. ఇది గమనించిన రాజశేఖర్ చిరునవ్వు నవ్వి, తానే ఇచ్చాడు.

"గిది పాంచ్‌రూప్యా — దో రూప్యా — ఏక్ రూప్యా సిక్కా — ఆరణా — ఏక్‌రూప్యా — ఆరణా సిక్కా — దోరూప్యా సిక్కా. పాంచ్ రూప్యా — " వాటిని తడిమి చెప్పసాగాడు బాల్‌కిషన్ !

"డబ్బులైతే సులూగా సెప్పేగలవు ! గానీ అదే వువ్వులైతే — సెప్పుకోగలవేటీ అంట? — ఏదేరంగులో



సెకండ్‌హాండ్ స్కూటర్ కొన్న సుబ్బారావును "నీ స్కూటర్ పెట్రోల్ మైలేజీ ఎంతిస్తుంది?" అడిగాడు రామారావు.

"యాభై వస్తుంది" చెప్పాడు సుబ్బారావు.

"అబ్బా... యాభై కిలోమీటర్లు వస్తుందా... పర్వాలేదే!"

"నా బొంద యాభైమీటర్లు" స్కూటర్‌ను కసిగా కాలుతో తంతూ చెప్పాడు సుబ్బారావు.

— పొనగంటి రవీందర్, ముస్తాబాద్

ఉందో సెప్పగలవేటీ?" తెలివైన ప్రశ్నవేశానని పొంగిపోతూ, గర్వంగా అందరివైపూ చూశాడు సింహాచలం —

"జెప్త" — నన్నాడు బాల్‌కిషన్ ! దుర్గపటానికి అలంకరించిన పువ్వుల్ని తెచ్చి ఇచ్చాడు సింహాచలం — అన్నీ సరిగ్గానే చెప్పాడు బాల్‌కిషన్ !

"ఓ ! కిషన్ ! మాకందరికీ కళ్ళున్నాయ్ ! దానివల్ల మాలో భక్తి వెర్రితలలు వేసి, రోజుకో క్రొత్త దేవుడిని రూపొందించి పూజిస్తూ మాలోమేమే కొట్లాడుకుంటున్నాము. మరి నీకు చూపు లేదు గదా ! నీవు దేవుని ఏ రూపంలో ఊహించుకుంటావు? దెయ్యాలున్నాయని నీవు కూడా నమ్ముతావా? అవి ఎలా ఉంటాయి? తనదైన ప్రత్యేక శైలిలో ప్రశ్నలవర్షం కురిపించాడు చైతన్య నాస్తిక్ !

"సార్ ! నాకు కన్పియ్యది... గానీ గీదేవుడిట్లుంటడు అని మీరు గీనా జెప్తే, సమజ్ జేసుకుంట... మాకు నజర్ లేదు. గందుకే దేవుడుగానీ దెయ్యంగానీ గన్పియ్యది... దేవునిరూపం మాకు దెల్వదు — 'దేవుడా' అని మాత్రం ప్రార్థిస్తము. గంతే !"

"ఏ జన్మ జన్మల పాప ఫలితమో—యీ జన్మలో నీకు చూపు లేకుండా చేసాడా భగవంతుడు. కనీసం యీ జన్మలోనైనా శివనామ జపం చెయ్యి ! వచ్చే జన్మలోనైనా నీ జీవితం ధన్యమౌతుంది" అని హితోపదేశం చేశాడు శాస్త్రి.

'కరుణామయుడు, మహిమాన్వితుడునగు పరలోకము ముందున్న నా ప్రభువుని వేడుకొనుము. నీకు యీ జన్మలోనే చూపుతెప్పించబడును—పిలువుడి—పలుకును; తట్టుడీ—తెరువబడును; కోరుడీ—యివ్వబడును! అని పరిశుద్ధ గ్రంథములో చెప్పబడియున్నది. నీ కొరకు స్వాస్థ్య కూటమిలో ప్రత్యేక ప్రార్థన చేసెదను —" అని అంటూ చెప్పసాగాడు దేవిడ్రాజు.

కాసేపు నిశ్శబ్దం అలుముకుంది. ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ "సారూ! మీరందరూ మంచిగ చదూకున్నోళ్లు! అకల్‌మంది—అయినా మీరు ఒక్కొక్క దేవుని బెట్టి, ఒక్కొక్క మతమనిజెప్పి పూజల్ చేస్తుంటిరి! మీలో మీరే లడాయించుకుంటున్నారు—గాని గీతలో.. గదే బగవద్గీతలో శ్రీ కిషన్ భగవానేమని జెప్పిండు సారూ!" ఈ జగమంతయూ అవ్యక్త రూపుడనగునాచే వ్యాపింపబడియున్నది" అన్నడు. నిరాకారుడైన దేవునికి మీరు రూపాలుయిచ్చి, నాదేవుడు, నాదేవుడు అన బట్టిన్ను, ఆపస్‌ల లడాయి షురూజేసిన. ఏ పేరుతో పిల్చినా, దేవుడు నిరాకారుడు, నామ రూపగుణ రహితుడు. అందరిదేవుడూ ఒక్కడే—కాని మనమే ఆ దేవున్కి పేరుబెట్టి, నా దేవుడు నా దేవుడు అనబట్టినమ్... సైకిల్‌పైన పొయ్యేటందుకుమనం సైకిలెక్కితొక్కాలె.. గంతేగానీ సైకిల్‌కు పూజ చేస్తే గది మనల్ని తీస్కబోతదా?... గట్లనే గీ దేవుల్లూ, ప్రవక్తలూ అవతారపురుషులు—వారు చెప్పింది మనమందరం ఆచరించి, ఆ పరమాత్మను చేరుకోవాలి. గంతేగానీ, వాళ్లు చెప్పింది ఆచరించకుండా, పూజలూ భజనలూ చేస్తే వుపయోగమేముంటుంది?" మీ కందరికీ మంచి అకల్ వున్నది. నజర్ గూడా వున్నది. గాని గది సరైన దిక్కుగ పోతాలేదు. మరి మాసుంటోల్లకి?... మేము ఒక్కనే దేవున్ని జూస్తము. మీలా మాకు మంది దేవుల్లు లేరు, మా దేవుడు గొప్ప—మా దేవుడు గొప్ప అని ఆ పర్స్‌ల లడాయించుకునే ముచ్చటేలేదు. మీరు అంధాగాళ్ల కంటే ఎమ్మికి గొప్పోల్లు సార్? మీరు మా కంటే ఎక్కువ అంధాగాళ్లు— మేమే నయం" అంటూ ఒక్క క్షణం అక్కడ నిలవబడకుండా తన సంచీ తీసుకుని వెళ్లిపోయేడు బాల్‌కిషన్!

ఆ షాక్ ట్రీట్‌మెంట్ నుండి తేరుకోవడానికి కొంత సేపు పట్టింది అందరికీ.

"ఆనాటి బాలకృష్ణుడు యశోదకు తన నోటిలో ప్రపంచాన్ని చూపించాడని అంటారు. అది నిజమో కాదో తెలియదుగానీ, ఈ నాడు తన నిజ అంధత్వంతో మనకంటిపై పేరుకుపోయిన పొరలను తొలగించి, నిజ పరమాత్మ దర్శనాన్ని కల్గించాడు. ఈ స్వ—పర మత వైషమ్యాలూ, వివిధ దేవతలూ, ఆ భక్తుల మధ్య వైరాలూ— యివన్నీ తాత్విక దృష్టి లోపించడంవలన, భౌతిక దృష్టి వల్ల వెర్రి తలలువేసిన దైవభక్తి పర్యవసానమేదా?... హే కృష్ణ భగవాన్! ఆ నాడు ధృతరాష్ట్రుడికి నీ విశ్వరూప సందర్శనాన్ని ప్రసాదించావు. ఈ నాడీ బాల్ కిషన్ తన విశ్వ స్వరూపాన్ని చూపి మాలోని అంధత్వాన్ని వెలెత్తి చూపాడు. మేమందరం అతనిలా గుడ్డివారమై వుండివుంటే, ఆ ధృతరాష్ట్రునిలా యీ బాల్‌కిషన్‌లా నీ నిజరూప సందర్శనాన్ని పొందే భాగ్యం కలిగేది కదా! ఓ పరమాత్మా! ఈ ప్రలోభాలకూ, మాయాజాలాలకూ లోనుకాకుండా నీ నిజసత్తత్వాన్ని వీక్షించేందుకూ, నిన్ను చేరుకునేందుకూ మమ్మల్ని గుడ్డివాళ్ళుగా చేసెయ్. లెటజ్ బిది బ్లైండ్ ఫరెవర్!"

ఆక్రోశించింది రాజశేఖర్ హృదయం.